రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ఉన్ని పరిశ్రమలను ప్రోత్సహించండి

## -హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 07, ప్రభాతవార్త:**
ఉన్ని పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్స హించి అభివృద్ధి చేయాలని హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఇబ్రహీంపట్నం అంబెద్కర్ చౌరస్తా నుండి శాస్త్రా గార్డెన్స్ వరకు ఒగ్గు కళాకారులతో ఆటా పాటలతో ,మహిళలు బోనాలతో ఉరేగింపుతో వెళ్లారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్రా గార్డెన్స్ లో శుక్రవారం కురుమ, గొల్ల దసరా ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంల్లో గొల్ల, కురుమలు వెనకబడి ఉన్నారని కొందరు పనులు వెతుక్కుంటూ వలసలు పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మాంసం, ఉన్ని, పాడి ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని వీటిపై దృష్టి సాదిస్తే కురుమ, గొల్లలు ఆర్థికంగా అభివృది చెందుతారని ఆయన సలహా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గోర్రెల, మేకల పెంపకంతో పాటు ఉన్నిని పరిశ్రమగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గంలో క్యామ మల్లేష్‌లాంటి వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కురుమ సంఘం వర్కింగ్ అధ్యక్షులు క్యామ మల్లేష్ మాట్లాడుతూ దొడ్డికొమురయ్య జయంతి, వర్ధంతులను అధికారంగా నిర్వహించాలని ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్ఠికి తీసుకెల్లాలని కొరారు. కార్యక్రమంలో కుర్మసంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషం, గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరితా, ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, నాయకులు కొత్తకుర్మ సత్తయ్య, మంగమ్మ శివకుమార్, క్యామ శంకర్, పొట్టి అయిలయ్య, పగడాల యాదయ్య, చీరాల రమేష్, కాలె గణెష్, రమేష్, మంగా వెంకటేష్, మల్లేష్ యాదవ్, బాల్‌రాజ్, పాశ్చ బాష, నిట్టు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


గొల్ల, కురుమల ఆత్మీయ సమేళనంలో మాట్లాడుతున్న హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ.

# బొడోని కుంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**శంషాబాద్ అక్టోబర్7, ప్రభాతవార్త :**
శంషాబాద్ మండలం సుల్తాన్‌పల్లి గ్రామంలో ఉన్న బొడోని కుంటను కొందరు దుండగులు ద్వంస చేశారని గ్రామ పంచాయతీ సభ్యుడు వీరా చారి గ్రామానికి చెందిన మాల శంకర్, లక్ష్మయ్యకు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమదారులు ఇష్టానూసారంగా వ్యవహారిస్తున్నారని ఫిర్యాదు చేశారు. గ్రామంలోని రైతులకు ఎంతో ఉపయోగపడే బొడోనికుంట ధ్వంసం చేయడం వలన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అందుకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిప్యూటీ తహసీల్దార్‌ను కోరారు.



# గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- సంబంధింత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నిఖిల**

**వికారాబాద్, అక్టోబర్ 7 ప్రభాతవార్త;**
వికారాబాద్ కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నాడు గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై పోలీస్, విద్యా, విద్యుత్, రవాణా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో 14 పరీక్ష కేంద్రాల్లో 4857 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్షలకు హాజరు అవుతున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్ష నిర్వహించే సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని..అదేవిధంగా టెక్నికల్ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో టాయిలెట్స్, త్రాగునీరు, ఫర్నిచర్ సమకూర్చాలని కలెక్టర్ సూచించారు. పరీక్షకు హాజరయ్యే మహిళా అభ్యర్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సౌకర్యాలు కల్పించాలని ఆమె అన్నారు. వాష్ రూమ్‌కు వెళ్లే దారులకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల హాజరు బయోమెట్రిక్ ద్వారా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు తీసుకువచ్చే లగేజ్ ని భద్రపరిచేందుకు ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్య నిమిత్తం రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, ఎన్టీఆర్ చౌరస్తా లాంటి స్థలాల్లో బస్సుల ఏర్పాటు చేయాలని వికారాబాద్ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ఇన్చార్జి డిఆర్ఓ, వికారాబాద్ ఆర్డీవో సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డిఓ విజయకు మారి, డి.ఎస్.పి. సత్య నారాయణ, తహశీల్దార్ షర్మిల, హెచ్. సెక్షన్ సూపరిండెంట్ రబీందర్ దత్తు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్, వికారాబాద్ డిపో మేనేజర్ మహేష్, అసిస్టెంట్ ఎగ్జామినేషన్ ఇన్చార్జి ప్రభు, ఎంఈఓ బాబుసింగ్ పాల్గొన్నారు.


వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల,

# వరదముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-రూ.10వేలు తక్షణ ఆర్థిక సహాయం అందించాలి**
**-ముంపు ప్రాంతాల్లో పర్యటించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**

**కొడంగల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**
ఇటీవలే కురిసిన భారీ వర్షాలతో వరదముంపుతో నిరాశ్రయులైన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు ఎనుము రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని కుమ్మరివాడ, బాలాజీనగర్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. భారీ వర్షానికి నష్టపోయిన బాధితులతో ఆయన మాట్లాడారు. అక్కడే జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. భారీ వర్షాలకు నిరా శ్రయులుగా మారిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలన్నారు. తక్షణ సహాయంగా రూ.10వేలు నగదు అందించడంతో పాటు ఒక్కొక్కరికి 35 కేజీల బియ్యం పంపిణీ చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు ప్రభుత్వం బాధ్యత వహించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు మానవతా దృక్పథంతో పరిశీలించి నష్టపోయిన వారి వివరాలను సేకరించాలన్నారు. వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం ఇప్పించాలన్నారు. ఈ సందర్భంగా దివంగత మాజీ ఎమ్మెల్యే నందారం సూర్యనారాయణ సతీమణీ నందారం అనురాధ అక్కడికి చేరుకొని రేవంత్‌రెడ్డితో మాట్లాడారు. తన పొలానికి నష్టం జరిగిందని రేవంత్‌రెడ్డి దృష్టికీ తీసుకువెళ్ళారు. వరధ నీరు తన పొలం నుంచి పొంగి ప్రవహించడం వల్ల మట్టి కొట్టుకుపోయి పంట నష్టం వాటిల్లిందని వివరించారు. తనకు నష్ట పరిహారం వచ్చే విధంగా అధికారులకు సూచించాలన్నారు. అంతకుముందు మండల పరిధిలోని అంగడిరైచూర్‌లో పర్యటించిన ఆయన ఇటీవలే మృతిచెందిన కాంగ్రేస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఎండీ. యుసుఫ్, మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రేస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, కొడంగల్ నయ్యూం, సోమశేఖర్, దాము, ఆనంద్ రెడ్డి, సంజీవ్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, తార్యానాయక్ తదితరులున్నారు.


వరద బాధితులతో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

# మంత్రి కెటిఆర్‌తో ఎమ్మెల్సీ కసిరెడ్డి భేటి


మంత్రి కెటిఆర్‌ను కలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి, చిత్రంలో ఎంపి రాములు ఉన్నారు.

**ఆమనగల్లు, అక్టోబర్07, ప్రభాతవార్త:**
ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను కలుసుకున్నారు. శుక్రవారం ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కసిరెడ్డి నాగర్‌కర్నూల్ ఎంపి రాములుతో కలిసి కలుసుకున్నారు. దసర శుభాకాంక్షలు తెలిపిన కసిరెడ్డితో మంత్రి కెటిఆర్ మునుగోడు ఉప ఎన్నికపై కొంత సేపు చర్చించారు. మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కలిసికట్టుగా సమన్వయంతో కృషి చేయాలని సూచించినట్లు ఎమ్మెల్సీ కసిరెడ్డి విలేకరులతో తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

**-సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి**
**-తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి**


ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న మండల నాయకులు

**పెద్దేముల్, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా కృషిచేయాలని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పెద్దేముల్ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళె భాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని గుర్తుచేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతిఒక్కరికి తాను అండగా ఉంటానని, సమిష్టిగా కృషిచేస్తే అంతిమ విజయం తమదేనని అన్నారు. ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, మాజీ వైస్ యంపిపి రుద్రారం గోపాల్‌రెడ్డి, యంపిటీసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, మండల అధ్యక్షుడు ధన్‌సింగ్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రుక్మాపూర్ రమేష్, మన్‌సాన్‌పల్లి రవి, సర్పంచ్‌లు జనార్ధన్‌రెడ్డి, చంద్రప్ప, గోవర్ధన్, యువనాయకులు నాగేందర్, సయ్యద్ ఇబ్రాహీం తదితరులు ఉన్నారు.

# అధికారులు నీరుగారుస్తున్నారు

## -చందన్‌వెల్లి భూబాధితులు....

**షాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
భూబాధితులకు న్యాయం చెయ్యడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని చందన్‌వెల్లి భూబాధితులు ఆరోపించారు. తమకు న్యాయం జరగాలని చేపట్టిన దీక్ష శుక్రవారంతో 69వ రోజుకు చేరుకుంది. దీక్ష శిభిరంలో భూనిర్వాసితుల సంఘం గౌరవ అధ్యక్షుడు వేమారెడ్డి, అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ.... బాధిత రైతులకు సమస్య పరిష్కారం చేస్తామని రమ్మని చెప్పిన చేవెళ్ల ఆర్డీవో వేణుమాధవ్ పరిష్కరించకుండా సమస్యను నీరుగార్చేలా వ్యవహారిస్తున్నాడని తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. భూములు కోల్పోయిన వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ఓసీలకు చెందిన నిరుపేదలు కూడా ఉన్నారన్నారు. 175 ఎకరాలకు నష్టపరిహారం ఇచ్చే వరకు పోరాటం ఆపేదిలేదని తేల్చి చెప్పారు. ఇన్ని వర్గాలకు చెందిన సుమారు వందమంది రైతులకు న్యాయం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది అక్రమార్కులు వంతపాడుతూ వారి పక్షాన మాట్లాడడం సరికాదన్నారు. మతకు న్యాయమైన పరిహారం అందేవరకు ఎవరికి భయపడేదిలేదన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు రెడ్డయ్య, నర్సింలు, అప్పలి అంతయ్య, గిరిబాబు, ప్రధాన కార్యదర్శి అనంత,ం ఎల్లేశ్, శోభ, నర్సింలు, సభ్యులు బాలయ్య, దయాకర్, అంజయ్య, బాలమ్మ, రంగం, కిషన్ లంబాడి చావలి, బాలకృష్ణ, రైతులు తదితరులు ఉన్నారు.


దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న భూబాధితులు

# కేశవరంలో ప్రభుత్వ భూమిని కాపాడండి

**-సర్వే చేసి హద్దురాల్లు ఏర్పాటు చేయాలి**
**-మండల తహసీల్దార్ వాణికి వినతిపత్రం**
**-మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోనె హన్మంతరెడ్డి**

**శామీర్‌పేట, అక్టోబరు 7, ప్రభాతవార్త**
కేశవరం గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 40గల భూమిని సర్వే చేయించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి ఆ ప్రభుత్వ భూమిని కాపాడాలని మూడుచింతలపల్లి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు, కేశవరం ఎంపిటిసి సభ్యులు గోనె హన్మంతరెడ్డి ఎంసిపల్లి మండల తహసీల్దార్ వాణిని కలిసి కోరారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని సర్వేనెంబరు 40గల దానిలో సుమారు 14ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కబ్జా కాకుండ రక్షించటానికి ముందుగ సర్వే చేసి వెంటనే హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆమెను కలిసి ఎంపిటిసి సభ్యులు గోనె హన్మంతరెడ్డి వినతిపత్రం అందజేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. దీనికి మండల తహసీల్దార్ వాణి స్పందించి సర్వేచేయిస్తామని తెలిపినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడటానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు.


మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వాణికి ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ వినతిపత్రాన్ని అందజేసిన కేశవరం ఎంపిటిసి సభ్యులు గోనె హన్మంతరెడ్డి

# వర్షాలతో చిన్నచెరువు అలుగు..వరద నివారణ చర్యలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
వర్షాలతో నిండిన చిన్నచెరువు అలుగు నుంచి వస్తున్న వరదనీటిని మళ్లించి ప్రజలకు ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్‌లో చిన్నచెరువు అలుగు పారుతుండటంతో వరదనీరు 7వ వార్డులోని గాంధీనగర్ కాలనీ వైపు వస్తుండటంతో ఇళ్లలోకి రాకుండా శుక్రవారం జేసీబితో కాలువ శుభ్రంగా చేసే పనులు చేపట్టారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చిన్నచెరువు పూర్తిగా నిండి మత్తడి నుంచి నీరు దిగువకు వస్తుండటంతో డ్రైనేజీకాలువను శుభ్రం చేసి వరద ముప్పులేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. స్థానిక కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతి నర్సింగ్‌రావు, సిబ్బంది ఉన్నారు.


వరదనీటికి డ్రైనేజీ కాలువ పనులు చేయిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

# జిల్లా రాజకీయ నాయకులు మునుగోడు ప్రచారానికి పయనం షురూ..

**-బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రచారానికి శ్రీకారం**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 7, ప్రభాతవార్త**
జిల్లా నుంచి వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రధానంగ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు అంతా మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొనటానికి తరలివెళ్ళటం ఆరంభమైంది. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, బిఆర్ఎస్ గులాబి పార్టీ శ్రేణులు అంత కూడ మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగ ప్రచారం కోసం వెళ్లారు. అదే విధంగ మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జిల్లా నుంచి బిఆర్ఎస్ నాయకులు తరలివెళుతున్నారు. అదే విధంగ మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నుంచి వివిధ మండలాల నుంచి బిజెపి నాయకులు ప్రచారంలో పాల్గొనటానికి ఇప్పటికే కొందరు వెళ్లటం, మరి కొందరు వెళ్లటానికి సిద్ధం అవుతున్నారు. అదే విధంగ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నంది కంటి శ్రీధర్ ఆధ్వర్యంలో పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు తరలివెళ్ళటం జరిగింది. కొన్ని రోజుల నుంచే కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు. అయితే ఆయా పార్టీల నాయకులు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నాయకులు జిల్లా నుంచి మునుగోడులో ప్రచారం కోసం నిత్యం కొందరు నాయకులు తరలివెళుతున్నారు. మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కూడ ఆరంభం కావటంతో ఆయా పార్టీ రాజకీయ నాయకులు, మేడ్చల్ జిల్లా నుంచి పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నాయకులను ప్రచారంలో పాల్గొనటానికి ఆయా పార్టీల అధ్యక్షులు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సమాచారం. అయితే మేడ్చల్ జిల్లాకు చెందిన వివిద పార్టీల నాయకులు అందరు కూడ మునుగోడు ప్రచారంలో బిజీబిజీగా ఉంటున్నట్లు చెప్పవచ్చు. ఇప్పటి నుంచే బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు తమ పార్టీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్న ధీమాలో ఉంటూ ప్రచారంకు తరలివెళుతున్నట్లు స్పష్టం అవుతుంది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కూడ రాజకీయ నాయకుల్లో మునుగోడు ఉప ఎన్నికల విషయంపై చర్చలు ఆరంభమైనాయి. మరోసారి రాజకీయ వేడి ఆరంభమైందని చెప్పవచ్చు. అయితే మునుగోడు ఉప ఎన్నికను జిల్లాకు చెందిన అన్ని పార్టీల నాయకులు కూడ ఎలా ఉంటుందనే విషయంపై నిత్యం ఆరాతీస్తూ ఉన్నారు. మేడ్చల్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు అంత కూడ మునుగోడుపైనే దృష్టి సారించారు. ఇక ఉప ఎన్నిక నవంబరు 3వ తేదీన ఉన్నందున జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు అంత కూడ మునుగోడు ప్రచారంపైనే దృష్టిపెట్టనున్నట్లు స్పష్టం అవుతుంది. ఇప్పటికే మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు కీలక నాయకులు మునుగోడు ప్రచారంలో పాల్గొంటూ ఉన్నారు. ఇక జిల్లాకు చెందిన నాయకులంత నవంబరు 3వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో కనిపించని పరిస్థితి ఏర్పడుతుందని చెప్పవచ్చు.

# కనుల పండువగా దుర్గమ్మ శోభాయాత్ర

**-పోటాపోటిగా అమ్మవారి ఆభరణాలు ,పట్టు చీరలు వేలం**

**నందిగామ అక్టోబర్7, ప్రభాతవార్త :**
నందిగామ మండలంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పదకొండు రోజుల పాటు ఆశేష భక్తజనావాళితో విశేషంగా పూజలందుకున్న దుర్గామాతను శుక్రవారం నిమజ్జన శోభాయాత్రను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరిపారు. మేకగూడలో దుర్గామాత సేవా సమితి, శ్రీ సాయి శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్ర కనులపండువగా సాగింది. ఈ సందర్భంగా అమ్మవారి ఆధరణాలు ముక్కు పుడక, పట్టుచీరలు వేలం పాట నిర్వహించారు. పోటా పోటిలో 4లక్షల 42వేల 76 రూపాయలను నిర్వహణ కమిటీలు దక్కించుకున్నాయి. ఈ వేడుకల్లో డిసిసిబి డైరెక్టర్ మేకగూడ సింగిల్ విండో చైర్మన్ కంకంటి మంజులారెడ్డి, శ్రీ సాయి శివాజీ యూత్ గౌరవ అధ్యక్షుడు మేకం రాజు, అధ్యక్షుడు మేకం యాదయ్య, మాజీ అధ్యక్షుడు బండారు రాజు, బండారు కుమార్ ,టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి వెంకటేష్, కుమ్మరి శ్రీశైలం, సి.వెంకటేష్, చిగుర్లపల్లి దేవేందర్ రెడ్డి, సట్టి ఎల్లారెడ్డి, కుమ్మరి మధు, యూత్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, బి.రవి ముదిరాజ్, ఎం.ప్రవీణ్, కుమ్మరి నర్సింలు, మహేష్, మంగలి భాను ప్రకాష్, మేకం జంగయ్య, మేకం శ్రీశైలం, పుర ప్రముఖులు ,గ్రామ ప్రజలు మహిళలు, యువకులు శోభాయాత్రలో పాల్గొన్నారు. దుర్గామాత నవరాత్రి వేడుకల్లో దేదీప్యమానంగా పూజలు చేసిన పురోహితుని గ్రామపెద్దలు శాలువాతో సన్మానించారు.


దుర్గామాత శోభాయాత్ర ముందు పురహితుని సన్మానిస్తున్న నిర్వహణ కమిటీ సభ్యులు

## కులవృత్తులను అభివృద్ధి పర్చడమే బీఆర్ఎస్ లక్ష్యం



లబ్దిదారులకు చేప పిల్లల పంపిణీ చేస్తున్న దృశ్యం

**కొత్తూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనటువంటి విధంగా తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులను అభివృద్ధిపరిచేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ తెలిపారు. కులవృత్తి అభివృద్ధిలో భాగంగా శుక్రవారం కొత్తూర్ మండల పరిషత్ కార్యాలయంలో మత్స్యకారులకు చేపల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కులవృత్తులను ప్రోత్సహించడానికి రాష్ట్రంలోని అన్ని కులాల వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేనటువంటి విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో పాటు కులవృత్తులను అభివృద్ధిపరిచేందుకు అన్ని కులాలకు సహాయ సహకారం అందిస్తూ కులాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గుండు సురేష్, గూడూరు సర్పంచ్ సత్తయ్య, ఎస్‌బిపల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మత్స్యకార సంఘం మండల అధ్యక్షులు పెంజర్ల ఉపసర్పంచ్ పి.రమేష్, మత్స్యకారులు తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి డాక్టర్ అమృత జోసఫ్

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 7,(ప్రభాతవార్త):**
గ్రామాల్లోని ప్రజలు సిజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగ ఉండాలని ఉమ్మడి కొందుర్గు మండల వైద్యాధికారి అమృత జోసఫ్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఆమె పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగ ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలని వేడిగా ఉన్న పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ధవాఖానాల రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గర్భం దాల్చిన మహిళలకు ప్రభుత్వ ధవాఖానలో ప్రతి నెల వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రసవాలు ప్రభుత్వ ధవాఖనాలో చేయించుకోవాలని పెర్కొన్నారు. ప్రభుత్వ ధవాఖానాలో ప్రసవించిన వారికి ప్రభుత్వం ప్రోత్సహకం అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిభిరంలో 136మందికి వైద్య పరీక్షలు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ ప్రభులింగం, లుదియా, లశ్వక్ అహ్మద్, ఎ ఎన్ ఎంలు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలి

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 7,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన ఎస్సీ యువకులపై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని టీ ఎమ్మార్పిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జంగయ్య మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విజయ ధశమి రోజు రావణసుర దిష్టిబోమ్మకు నిప్పంటించాలని బీజేపీ, టీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించగ అదే గ్రామానికి చెందిన ఎస్సీ యువకులు హిందూ మతంలోని శివ భక్తుడు అయిన రావణుని ఎలా కాలుస్తారని నిలదీశారు. ఈ క్రమంలో జరిగిన గోడవలో ఎస్సీ యువకులకు గాయాలైయాయి. గాయపరిచిన వ్యక్తులపై విచారణ జరిపి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని జంగయ్య పెర్కొన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపిన మున్సిపల్ కౌన్సిలర్లు



పోచారం మున్సిపల్ కౌన్సిలర్లు మంత్రి మల్లారెడ్డిని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపుతున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్‌కు చెందిన ఇరువురు కౌన్సిలర్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని శుక్రవారం కలిసి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపినట్లు పేర్కొన్నారు. పోచారం మున్సిపల్ కౌన్సిలర్లు బాలగోని వెంకటేశ్ గౌడ్, సింగిరెడ్డి సాయిరెడ్డిలు మంత్రిని ఆయన ఇంటి వద్ద కలిసి పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. అనంతరం రాజీవ్ గృహకల్ప కాలనీలో నూతనంగా అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రికి కౌన్సిలర్ సాయిరెడ్డి వినతి పత్రం అందజేశారు. రాజీవ్ గృహకల్ప కాలనీ, వికలాంగుల కాలనీతో కలిపి మొత్తం ఐదు కౌన్సిల్ వార్డులున్నాయి. దాదాపు 15 వేల జనాభా నివసిస్తుంది. ఇక్కడ ఒక్కటే అంగన్‌వాడీ సెంటర్ మాత్రమే ఉంది. మరొకటి ఇక్కడ అంగన్ వాడీసెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటుకు ఒక ప్రభుత్వ భవనం ఉందని అందులో ఏర్పాటు చేయడానికి వసతి ఉందని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు కౌన్సిలర్ సాయిరెడ్డి తెలిపారు.

## దుర్గామాత నమోస్తుతే

### -నందిగామలో భక్తిశ్రద్ధలతో పూజలు

**నందిగామ అక్టోబర్7,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతకు శుక్రవారం గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దుర్గామాత నిమజ్జనోత్సవ శోభాయాత్రను పురస్కరించుకొని వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య నేతృత్వంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ గట్టి భద్రత చర్యలు చెపట్టారు. దుర్గామాత నిమజ్జనోత్సవ శోభాయాత్ర సందర్భంగా సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి, జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌లు మాట్లాడుతూ... ప్రజలందరికి మంచి జరిగి విజయాలు చెకూరాలని అమ్మవారిని వెడుకున్నట్లు తెలిపారు.



నందిగామలో చివరి రోజు పిల్లలతో కలిసి పూజల్లో పాల్గొన్న విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు

# పంచాయతీలో నిధులలేమి..దాత చొరవతో సిసిరోడ్డు

### -గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి: సర్పంచ్
### -ప్రధానచౌరస్తారోడ్‌కు ప్రైవేట్ నిధులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో పాలకవర్గాలు అభివృద్ది పనులు చేపట్టలేకపోతున్నారు. ఘట్‌కేసర్ మండలంలో 11 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రభుత్వం నుంచి అభివృద్ధికి నిధులు, రిజిస్ట్రేషన్లకు సంబంధించి బదిలీపన్నులు (టీడీలు) విడుదల కాకపోవడంతో ప్రజాప్రతినిధులు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. ప్రధానంగా రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టడానికి గ్రామపంచాయతీల్లో నిధులు లేక దాతలను ఆశ్రయిస్తున్నారు. మండలంలోని ఘణాపూర్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నేతలు కేపీఆర్ఐటీ కళాశాల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిని కలిసి సిసి రోడ్డు వేయించాలని కోరగా ఆయన స్పందించి వేయించారు. గ్రామంలోని ప్రధాన చౌరస్తా బస్టాప్ వద్ద ప్రతాపరెడ్డి మూడు లక్షల రుపాయలు వెచ్చించి సిమెంట్‌రోడ్డు పనులు చేయించారు. గతంలో ఇక్కడ బిటి రోడ్డు ఉండగా వర్షాలకు గుంతలు పడి కొట్టుకుపోవడంతో మేడ్చల్ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రతాపరెడ్డి సిసి నిర్మాణం పూర్తి చేశారు. ఈమేరకు శుక్రవారం సిసి రోడ్డును ప్రారంభించి దాత కేపీఆర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి



ఘణాపూర్‌లో సిసిరోడ్డు ప్రారంభించి దాత మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్ గోపాల్‌రెడ్డి

దాతలు తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి గట్టగళ్ల రవి, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు వేముల మమతా మహేశ్‌గౌడ్, నానావత్ రూప్‌నసింగ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, వార్డుసభ్యురాలు వేముల శోభ, కోఆప్షన్ సభ్యులు వట్టి ఇన్నారెడ్డి, నానావత్ సురేశ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్‌గౌడ్, రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల గోవర్ధన్‌గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్, నాయకులు వేముల మహేశ్వర్‌గౌడ్, వద్య సురేశ్‌నాయక్, దొంకెన వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి : రేవంత్ రెడ్డి

**పరిగి అక్టోబర్7,ప్రభాతవార్త :**
వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఆశీర్వదిస్తే జిల్లా నుంచే రాష్ట్ర రాజకీయాలను శాసిద్దామని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగిలో మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మన ప్రాంతాన్ని అభివృద్ధి మనమే చేసుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన ప్రాజెక్టులను తిరిగి పూర్తి చేసుకుందామన్నారు. ధరల పేరుతో పేదల భూములన్ని లాకుంటున్నారన్నారు. తాము అధికారంలో రాగానే ధరణిని రద్దు చేస్తామన్నారు. రాబోయే రోజులు తమవేనని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు జాతీయ రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ 6



సమావేశంలో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి

లేదా 12 నెలల్లో ఆత్మహత్య చేసుకోవడం ఖాయం అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు టి రితిక్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## 14న విజయవాడలో సిపిఐ బహిరంగసభ పోస్టర్ ఆవిష్కరణ

**శామీర్‌పేట, అక్టోబరు 7, ప్రభాతవార్త**
ఈ నెల 14వ తేదీన విజయవాడలో సిపిఐ బహిరంగసభ జరుగుతుందని, జాతీయ సభల సందర్భంగ జరుగుతున్న బహిరంగసభకు భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మూడుచింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్ కోరారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో సిపిఐ బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. సిపిఐ జాతీయ మహాసభల సందర్భంగ జరిగే బహిరంగసభకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లనున్నట్లు టి.రాములుగౌడ్ పేర్కొన్నారు. దీనిలో ఆయనతో పాటు మండల సిపిఐ సహాయ కార్యదర్శి చంద్రయ్య, బి.వెంకటేశ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చడం కోసమే 10రూపాయల భోజనం

### - టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీశైలంగౌడ్



భోజనం ప్యాకెట్లను అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

**షాద్‌నగర్, అక్టోంబర్ 7, (ప్రభాతవార్త) :** నిరుపేదల ఆకలి తీర్చడం కోసమే 10 రూపాయల భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని నిరుపేదలకు ఒక పూట భోజనం అందించడం చాలా సంతోషంగా ఉందని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీశైలంగౌడ్ అన్నారు. ఉపాధ్యాయ సేవా వారధి ఆధ్వర్యంలో రామలింగేశ్వర సహకార సంఘం, కల్పవృక్ష ఫౌండేషన్ సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసిన 10రూపాయల భోజనం కార్యక్రమానికి గురువారం సోలీపూర్ మాజీ సర్పంచి, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీశైలంగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై నిరుపేదలకు 10రూపాయల భోజనం ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ సేవా వారధి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి దాతలు అధిక సంఖ్యలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక పూట నిరుపేదలకు భోజనం అందించడం చాలా గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ భోజనాలకు ఉపాధ్యాయుడు శ్రీశైలం తన కుమారుని జన్మదినం సందర్భంగా రూ.2000 వేలు, ఆశంబాబు రిటైర్డ్ ఉపాధ్యాయులు 1100 రూపాయల నగదును సేవా వారధికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ మిత్రులు ఆశంబాబు, గంతల నటరాజ్, వెంకటయ్య, బుచ్చయ్య, నందిగామ సురేష్‌కుమార్, బాబుచంద్, గణేష్‌కుమార్, శ్రీశైలం, బద్య, లోక్యనాయక్, తిరుపతయ్య, శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలు తీసుకున్న ప్రశాంత్ రెడ్డి



**శంషాబాద్ అక్టోబర్7,ప్రభాతవార్త :**
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ టిఆర్ఎస్వీ అధ్యక్షుడు కొడిగంటి ప్రశాంత్ రెడ్డి శ్రీశ్రీశ్రీ మన్నారాయణ చిన్న జీయర్ స్వామిని కలిసి మంగళ శాసనాలు తీసుకున్నారు. విజయదశమి నుండి ప్రజలందరికి మేలు కలగాలని రాష్ట్రం మరింత శరవేగంగా అభివృద్ధి పథంలో నడిచే విధంగా దీవించాలని స్వామివారిని కోరినట్లు ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన టీఆర్ఎస్ నాయకులు

**దౌల్తాబాద్, అక్టోబర్ 07,ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన ఇద్దరు టీఆర్ఎస్ వార్డు మెంబర్‌లు, టీఆర్ఎస్ కార్యకర్తలు మాటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కోట్ల హన్మంతు ఆద్వర్యంలో సుమారు 100మంది టీపీసీసీ అధ్యక్షులు మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి సమక్షంలో శుక్రవారంరోజు కొడంగల్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన వారికి రేవంత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోడి వెంకట్‌రెడ్డి, వెంకట్‌రావ్, వీరన్న, వెంకట్‌రాములు, కొటంరాములు, పార్టీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉపఎన్నికల ప్రచారానికి బిజెపి నాయకులు



కుంట్లగూడెం గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారానికి ఘట్‌కేసర్ మండల బిజెపి నాయకులు వెళ్లారు. మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామానికి ప్రచార ఇంచార్జ్‌గా ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిని నియమించగా శుక్రవారం ఆయన అక్కడికి వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుంట్లగూడెం గ్రామంలో బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ఓటర్ల సమస్యలను అడిగి తెలుసుకుని చేనేత కార్మికులతో మాట్లాడారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షులు ఏసీ రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు కానుగు కనకయ్య, ప్రధానకార్యదర్శి శివారెడ్డి, కంకల శ్రీశైలం, ఓబిసి మోర్చ అధ్యక్షులు నరేశ్, ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, వార్డుసభ్యులు బేలె సురేశ్, మేడ్చల్ జిల్లా కార్యవర్గసభ్యులు ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చ మాజీ ప్రధానకార్యదర్శి కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, మిరియాల నర్సింహ్మా, దామోదర్‌రెడ్డి, బసవరాజుగౌడ్, సాయిలు, నరేందర్‌రెడ్డి, ప్రవీణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డుపై మాజీ సర్పంచ్ హర్షం

### -చైర్‌పర్సన్, కమిషనర్, కార్మికులకు సన్మానం
### -కార్మికులకు యాదగిరియాదవ్ రూ.30వేలు కానుక

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం నుంచి ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి రెండోసారి స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు రావడం పట్ల మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ సన్మానం చేశారు. పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఆయన చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ ఎన్.వసంత, మేనేజర్ ఎం.అంజిరెడ్డిలతో పాటు పారిశుద్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా సపాయి కార్మికులకు యాదగిరియాదవ్ రూ.30,000లు నగదు కానుకగా అందజేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో పారిశుద్యం మెరుగు పరిచి పచ్చధనం, పరిశుభ్రతను సాధించి జాతీయ స్థాయిలో క్లీన్‌సిటిగా కేంద్రం నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును పొందడంలో అందరి కృషి ఉందన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన అవార్డులు తీసుకురావడానికి అధికారులు, పాలకవర్గం, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ కోరారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

## కడుపు నొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

**మొయినాబాద్, అక్టోబర్ 07, ప్రభాతవార్త :** కడుపునొప్పి బరించలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మొయినాబాద్ మండల పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపినవివరాల ప్రకారం శాబాద్ మండలం, చెందన్‌వెల్లి గ్రామానికి చెందిన చాకలి మల్లమ్మ తన బ్రతుకుదేరువు కోసం తన ఇద్దరు కోడుకులతో మొయినాబాద్ గుల్నాన్‌కాలనీలో నివాసముంటు జీవణం కోనసాగిస్తున్నారు, గురువారం రాత్రి 9 గంటల సమయానికి కుటుంబ సభ్యులందరికతో కలిసి భోజనం చేసి పడుకున్నారు, శుక్రవారం ఉదయం ఉదయం 6 గంటలకు మల్లమ్మ తన చిన్న కోడుకు అయిన రమేష్ (22) ఉడ్చడానికి డోర్ కొట్టి ఎంతసేపటికి తలుపు తెరవకపోవడంతో బలవంతంగా డోర్‌ను తెరిచి చూడగా అప్పటికే రమేష్ ఉరి వేసుకోని మరణించు యున్నాడు, మృతుని తల్లి మల్లమ్మ వివరాల ప్రకారం తన కోడుకు చాల రోజుల నుండి కడుపు నోప్పితో బాదపడుతూ ఉండటం వల్ల ఉరివేసుకునాడని రమేష్ యొక్క తల్లి ఇచ్చిన పిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదుచేసుకోని, మృత దేహం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు,

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**షాద్‌నగర్, అక్టోంబర్ 7, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణ శివారులోని సందర్శిని హోటల్ వద్ద 44వ జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి మృత్యువాత పడ్డారని స్థానిక సీఐ నవీన్‌కుమార్ శుక్రవారం ఉదయం తెలిపారు. హోటల్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడని సుమారుగా అతని వయసు 45 సంవత్సరాలు ఉంటుందని సీఐ తెలిపారు. ఎవరైనా తెలిసిన వారు ఉంటే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నవీన్‌కుమార్ వివరించారు.

### వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

నాగారం అక్టోబర్7,ప్రభాతవార్త : హోలియన్‌కు చెందిన సుప్రసిద్ధ బాడీ పెయిన్ ఎక్స్‌పర్ట్ ప్రతి ఇంటికి సుపరిచితమైన అయోడెక్స్ తమ నూతన వేరియంట్ అయోడెక్స్ పవర్ జెల్‌ను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ నూతన ఉత్పత్తి ఆయుర్వేద సుత్రాలతో తీర్చిదిద్దబడింది. దీనితో నాలుగు శక్తివంతమైన నొప్పి నివారిణిలు ఉన్నాయి. ఈ శక్తివంతమైన ఫార్ములేషన్‌లో యాక్టివ్ ఇంగ్రేడియంట్స్ అయిన బోస్‌వెల్లి యా, కాప్సికమ్ ఎక్స్‌ట్రాక్ట్, పెప్పర్‌మింట్ సత్వ, గింధ్‌పుర తైల ఉన్నా యి. విభిన్నమైన శరీర నొప్పులకు ఉపశమనం అందిస్తుంది. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి సమూలంగా మార్చ డంతో పాటుగా శతాబ్ద కాలం ప్రతి ఇంటిలోనూ అత్యంత నమ్మకమైన పేరుగా లక్షలాది మంది వినియోగదారులకు అందిస్తున్నట్లు వెల్లడించింది.

## నంది వనపర్తి సిద్దేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి కృషి : చంద్రశేఖర్‌రెడ్డి



బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కమిటీ సభ్యులు

**యాచారం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో గల శిథిలావస్థకు చేరిన ప్రాచీన శివాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఆయ నను మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పురాతన శివాలయ అభివృద్ధి, నిత్య పూజా కార్యక్రమాలకు సహకరించాలని కోరగా స్పందించిన చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అనేక దేవాలయాల నిర్మాణ, అభివృద్ధికి సహాయ సహకారాలు అందించానని తెలిపారు. అతి త్వరలోనే శిథిలావస్థకు చేరిన పురాతన శివాలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని తెలిపారు. గ్రామానికి ఈశాన్య మూలన ఉన్న పురాతన శివాలయం శిథిలావస్థకు చేరడం, రోజు వారీ ధూపదీప నైవేద్యాలు లేకపోవడం గ్రామానికి మంచిది కాదని తెలిపారు. గ్రామ ప్రజలందరి సహాయ సహకారాలు తీసుకుని పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోచారం మహేందర్‌రెడ్డి, కాళ్ల జంగయ్య, కొండాపురం పాండు, కొంగరి లింగం, పోలోజు రాజు, సాయి, జాపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సంగీత విభావరి



అలరించిన సంగీత విభావరిలో ఆటపాటలు

**వికారాబాద్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 22వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో నిర్వహించిన భక్తి సంగీత విభావరి భక్తులకు, ప్రేక్షకులకు ఎంతగానో అలరించిందని నిర్వాహకులు వెంకట సత్యకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ కార్యక్రమం సుమారు రెండుగంటల పాటు కొనసాగిందని అన్నారు. 15 ంచి 20 వరకు భక్తి పాటలు ఆలపించి భక్తులు, ప్రేక్షకులు మైమరిపించడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రీథంప్లేయర్ (తబలా)మహమ్మద్ ఖాన్ గాయకులు లక్ష్మణ్, విఠల్, శ్రీలేఖ, శ్రీకాంత్, శ్రీనివాస్, కీబోర్డ్ ప్లేయర్ లాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## ఎమ్మెల్యే నాగేశ్వర్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ మల్లికార్జున్



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కలిసిన కౌన్సిలర్ మల్లికార్జున్ తదితరులు

**మేడ్చల్, అక్టోబర్ 7. ప్రభాతవార్త ః**
గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వర్ రావు, రాజ్యసభ సభ్యుడు వి. రవి గాయిత్రిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోశివ, కిషోర్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు దసరా శుభాకాంక్షలు



మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన గుండ్లపోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్

**మేడ్చల్, అక్టోబర్ 7. ప్రభాతవార్త ః**
టీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటీఆర్‌ను గుండ్లపోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. గురువారం పలువురు నేతలతో కలిసి వెళ్లిన ఆయన మంత్రికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణలో జాతీయ పార్టీ పెట్టడం శుభపరిణామం

### -టిబిసికెఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింత రమేశ్‌గౌడ్

**శామీర్‌పేట, అక్టోబరు 7, ప్రభాతవార్త**
తెలంగాణలో జాతీయ పార్టీ పెట్టటం శుభపరిణామమని, దేశ రాజకీయాల్లో సిఎం కెసిఆర్ రాణించాలని కోరుకుంటున్నట్లు టిబిసికెఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింత రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ జాతీయ పార్టీని పెట్టటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగ రాష్ట్ర అధ్యక్షులు చింత రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ జాతీయ పార్టీ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమన్నారు. దేశ రాజకీయాల్లో రాణించి ప్రధాని పదవిని అధిరోహించాలని, విజయపథంలో పార్టీ ముందుకు సాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. తెలంగాణ బిసి కార్మిక సేవా సంఘం తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు చింత రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, అక్టోంబర్ 7, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు కేటాయించిన గ్రామాలలో ఆయన ముమ్మర ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయా గ్రామాలలోని ఓటర్లకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, రాబోయే ఉప ఎన్నికల్లో సహితం బీఆర్ఎస్ అభ్యర్థిదే విజయం అని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. మునుగోడు ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే వెంట తరలి వెళ్లిన వారిలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



మునుగోడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## దళితబంధు దేశంలోనే ఆదర్శం : ఎమ్మెల్యే



దళిత బంధు కింద కారు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**మర్పల్లి అక్టోబర్ 07 ప్రభాతవార్త:**
తెలంగాణా ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.మర్పల్లి మండలంలోని కొటమర్పల్లి గ్రామానికి చెందిన దళితబందు పథకంకింద షిఫ్టుదిర్ఘుర్ కారును ఆయన అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రీ దళితులు అభివృద్ధి చెందాలనే ముఖ్య సంకల్పంతో ప్రతిదళితునికి 10లక్షల రూపాయలమంజూరి చేయడం జరుగుతుందనీ దళితులు దీనిని సద్వినియేగం చేసుకుని అభివృద్ధి చెందాలనీ ఆయన కోరారు.త గతంలో యస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత నిరుద్యోగులకు స్వయం ఉపాధికోసం చాలి చాలనీ నిధులు ఇవ్వడంతో సంవత్సరాలు గడుస్తున్నా ఆనిధులతో అటు ఉపాధి పొందలేక ఇటుతిరిగి డబ్బులు కట్టలేక ఎక్కడ వేసినా గొంగళి అక్కడే అన్న చందంగా మారిందనీ అందుకే వ్యాపారానికి సరిపోయే నిధులు మంజూరి చేయడం గర్వకారణంఅని అన్నారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శీ బిరాచయ్య, నాయకులు అశోక్,జైహింద్‌రెడ్డి,తహాశిన్,ఖధీర్,సంపత్ నర్సింలు తదితరులు పాల్గోన్నారు.

## నూతన ఆసరా పెన్షన్ల డబ్బుల పంపిణీ



పెన్షన్ డబ్బులు అందిస్తున్న నాయకులు.

**బొంరాస్‌పేట్,అక్టోబర్7,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల,బోట్లోనితాండ గ్రామాలలో సర్పంచ్ స్వరూప,ఎంపిటీసి తిరుపతయ్య తెలంగాణ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పెన్షన్ల డబ్బులను లబ్దిదారులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం నాడు 70మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్ డబ్బులను అందించడంజరిగిందన్నారు.రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 50లక్షల మందికి కొత్తగా పెన్షన్లను మంజూరు చేయడం, ఇంత భారీస్థాయిలో వృద్దులు,వితంతువులు,దివ్యాంగులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైకప్రభుత్వం భారత్ రాష్ట్ర సమితి ప్రభుత్వం అన్నారు.సీఎం కేసిఆర్,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పెన్షన్ రానివారిలో అర్హులైన వారు ఉంటే మీసేవా కేంద్రాల ద్వార దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో బోట్లోనితాండ సర్పంచ్ మేగ్యానాయక్,బిఆర్ఎస్ యూత్ నాయకులు మల్లేష్ గౌడ్,నేహ్రూనాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య, తిరుపతి, అంజిలయ్య,బిపిఎం ఖలీల్,ఆసరా లబ్ధిదారులు పాల్గోన్నారు.

## పరిగిలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం

-రాష్ట్ర కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షుడు బూనేటి మారుతీ కిరణ్



పూడూరు మండలం తిమ్మాపూర్‌లో కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర బిజెపి నాయకుడు మారుతీ కిరణ్,మల్లేశం,అనీల్ తదితరులు

**పూడూరు, అక్టోబర్ 7. ప్రభాతవార్త :**
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని రాష్ట్ర కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షుడు బూనేటి మారుతీ కిరణ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పరిగి అసెంబ్లీ నియోజకవర్గం,పూడూరు మండలం పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో బిజెపి కార్యకర్త ఇంట్లో మండల పార్టీ కార్యకర్తలతో కలిసి అల్పాహారం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.అనంతరం చెన్‌గోముల్ నుండి రేగడి మామిడిపల్లి గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో ఉన్న వాగు వంతెనపైనుండి వెళ్లుతున్న నీటి ఉధృతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మల్లేశంపటేల్ ,మండల పార్టీ అధ్యక్షుడు జాజుల అనీల్,మండల ఇంచార్జీ రాము యాదవ్, మండల పార్టీ సీనియర్ నాయకులు అంజనేయులు, రాజు, రాజేష్ గౌడ్,పరమాన్‌దాస్,ప్రసాద్‌గౌడ్,మాణిక్యం,శివ,అనీల్‌కుమార్ పలు గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన వడ్ల నందు



మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన వడ్ల నందు

**వికారాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం నాడు బిఆర్ఎస్ యువ నాయకులు వడ్ల నందు నగరంలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట వికారాబాద్ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రరెడ్డి,ఎంపిటిసి శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ దశరథ్ రెడ్డి,కౌన్సిలర్ చందర్ నాయక్, సర్పంచ్‌లు పరమేష్, అంజయ్య, నాయకులు నరసింహారెడ్డి,సామా ప్రభాకర్ రెడ్డి,విజయ్ కుమార్,లక్ష్మయ్యలు తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**వికారాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నాడు చోటుచేసుకుంది.సీఐ టంగుటూరి శ్రీ ఎ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పరిగి మండలం జాఫర్‌పల్లి గ్రామానికి చెందిన బ్యాగరీ యాదయ్య(25) బుధవారం సాయంత్రం సమయంలో టిఎస్34జి4746మోటార్ సైకిల్ పై వికారాబాద్ కు వచ్చి తిరిగి ప్రయాణమయ్యాడు.మద్గుల్ చిట్టెంపల్లి గ్రామ శివారులో గల పెద్దమ్మ గుడి వద్ద కు చేరుకోగా..ఎదురుగా వస్తున్న ఏపీ 16 ఆర్3666 వ్యాగన్‌ఆర్ కారు అతివేగముగా వస్తూ ఢీ కొట్టింది.దీంతో తీవ్ర గాయాలైన యాదయ్య చికిత్సనిమిత్తం నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గురువారం రాత్రి యాదయ్య మృతి చెందాడు.మృతుడి అన్న బ్యాగరి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కోన్నారు.

# ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

-కొడంగల్ అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం నీవు సిద్ధమా..
-తాలుక యూత్ అధ్యక్షులు నరేష్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు.

**బొంరాస్‌పేట్,అక్టోబర్7,ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి టీపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి వణుకు పుట్టిందని తాలుక యూత్ అధ్యక్షులు నరేష్‌గౌడ్,మాడిగె శ్రీనివాస్ అన్నారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలను చూసి కొడంగల్ నుండి పోటీ చేయడానికి నిరాకరిస్తున్నడని దమ్ముంటే కొడంగల్‌లోనే పోటీ చేస్తానని ప్రకటించాలని అయన సవాల్ చేశారు.గురువారం నాడు దుద్యాల్ మండలంలో జెండా అవిష్కారణ కార్యక్రమంలో టీపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి కేటీఆర్‌కు విసిరిన సవాల్‌ను మేము స్వీకరిస్తున్నమని,తమ స్థాయికే తగని వ్యక్తి మంత్రి కేటీఆర్‌కు సవాల్ విసరడం విడ్డురంగా ఉందనిఅన్నారు.చేసిన అభివృద్ధిపై చర్చకు ఎప్పుడైన ఎక్కడైన తాము సిద్దం అన్నారు.మాటలు తప్ప చేతలలో చేయని వ్యక్తి,కొడంగల్ ప్రజలు తగిన బుద్ధిచెప్పి ఇక్కడి నుండి తరమికొడితే మల్కాజ్‌గిరిలో పడ్డ ఓటుకు నోటు దొంగవి అన్నారు.ఎమ్మెల్యేగా పట్నం నరేందర్‌రెడ్డి గెలిచిన తర్వత సిఎం కేసిఆర్ సహకారంతో కోట్లాది రూపాయలు అన్ని వర్గా ప్రజలకు చేసిన అభివృద్ధి,సంక్షేమం వలనే ప్రతిగ్రామం కళకళలాడుతున్నాయని అన్నారు.అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇంకా మోసపూరిత మాటలతో ప్రజలను మోసంచేస్తున్నడాని అన్నారు.నియోజకవర్గంలో అభివృద్ధి మొత్తం అయనే చేసినట్లు చేప్పడం సిగ్గుచేటాని వారు అన్నారు.నియోజకర్గ అభివృద్ధిపైన ఎలాంటి అధారాలు లేకుండా చిల్లరగా మాట్లాడే రేవంత్‌రెడ్డి అభివృద్ధిపై చర్చకు ఏగ్రామం లోనైన ఆధారాలతో సహతాము చర్చకు సిద్ధం అని వారు సవాల్ విసిరారు. దుద్యాల్ మండల ఏర్పాటులోను నీకు ఎలాంటి సంబంధంలేదని,నీవ్వు ఏ మంత్రి దగ్గరకుగాని,అధికారులనుగాని కలిసి మండలం ఏర్పాటుకు ప్రయత్నించలేదని అన్నారు.ఇకనైన ఒళ్ళు దగ్గరపెట్టుకొని నిజాలు మాట్లాడకుంటే రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ది చెబుతారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు జావిద్,ప్రధానకార్యదర్శి బసిరెడ్డి,ఉపాధ్యాక్షులు సాయిలు, ఉపసర్పంచ్ కేశవులు,మార్కెట్ డైరేక్టర్ హైమద్‌పాషా,బిఆర్ఎస్ నాయకులు వాజిద్‌మియా,నర్సిములుగౌడ్,రాజు,మహ్మద్ జహీర్,కుర్షిదల్లి,చాంద్‌పాషా, తుడుం రమేష్,కాసిం పటేల్,కె రాములు,బుగ్గప్ప,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని దేశ ప్రజలు ఆదరిస్తారు : గోలి శ్రీనివాస్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్07, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో నూతనంగా ఆవిర్భవించిన బిఆర్ఎస్ పార్టీని దేశ ప్రజలు ఆదరిస్తారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాబోవు రోజులలో బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాలలో చక్రం తిప్పడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. జాతీయ స్థాయి రాజకీయాలలోకి ముఖ్యమంత్రి కెసిఆర్ రావడం దేశానికే శుభసూచకమని గోలి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలల సాకారంలో టిఆర్ఎస్‌పార్టీ పాత్ర, ప్రత్యేక రాష్ట్రాభివృద్దిలో కెసిఆర్ సమర్ధవంతమైన పనితీరుపై దేశ ప్రజల మనస్సులను దోచుకున్నారన్నారు. నీతివంతమైన పనితీరుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నిదర్శనమని గోలి కొనియాడారు. దేశంలోని అనేక రాష్ట్రాలు కెసిఆర్ పనితీరును కీర్తిస్తున్నాయన్నారు. దేశ చరిత్రలో లేని అనేక సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి వాటిని సమర్ధవంతంగా అమలు చేస్తున్న తీరును దేశ ప్రజలు గుర్తించారన్నారు. బిఆర్ఎస్ పార్టీని దేశంలో అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తారని శ్రీనివాస్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో ఆర్యవైశ్యులందరూ బిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలి : గణేష్ గుప్తా



ఆర్యవైశ్యుల సమావేశంలో మాట్లాడుతున్న గణేష్ గుప్త

**శంషాబాద్ అక్టోబర్7,ప్రభాతవార్త :**
త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో ఆర్యవైశ్యులందరూ బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గణేష్ గుప్తా పిలుపునిచ్చారు.ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శుక్రవారం మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాల ఆర్యవైశ్య ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.తెలంగాణ ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ చైర్మన్ అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గణేష్ గుప్తా మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు.ఉప ఎన్నికల్లో ఏడు మండలాల్లోని ఆర్యవైశ్యులందరూ కెసిఆర్ బలపరిచిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గణేష్ గుప్తా పిలుపునిచ్చారు.గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు.ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ విభాగం చైర్మన్ చింతల రవి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మున్నూరుకాపు సంఘం ప్లీనరీ సమావేశానికి వెళ్లిన జిల్లా నాయకులు



మేడ్చల్ జిల్లాకు చెందిన మున్నూరుకాపు సంఘం నాయకులు రాష్ట్ర స్థాయి ఫ్లీనరీ సమావేశాలకు వెళ్లిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిది అక్టోబరు 7, ప్రభాతవార్త**
మున్నూరు కాపు సంఘం రాష్ట్ర స్థాయి మొదటి ప్లీనరీ సమావేశానికి మేడ్చల్ జిల్లాకు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు పలువురు తరలివెళ్లారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు మున్నూరుకాపు రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు వరంగల్‌లో జరిగిన ప్లీనరీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్‌పటేల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేల్పుల శ్రీనివాస్, వైస్‌ప్రసిడెంట్ గుజ్జ రమేష్, మాజీ కార్పోరేటర్ గంధం నాగేశ్వర్‌రావు, కోట్ల శంకర్ పలువురు నాయకులు మేడ్చల్ జిల్లా నుంచి పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరుకాపుల బలోపేతంతో పాటు గ్రామ స్థాయి సంఘం పటిష్టతకు ఈ ప్లీనరీ సమావేశంలో చర్చించటం జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య మున్నూరుకాపు సంఘం బలోపేతం, పటిష్టతకు దిశనిర్దేశం చేసినట్లు ఉపాధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్ తెలిపారు.దీనిలో వారితో పాటు రాష్ట్ర కోశాధికారి విష్ణుజగతి, వర్కింగ్ ప్రసిడెంట్ చల్ల హరిశంకర్, పలు జిల్లాల అధ్యక్షులు పాల్గొనటం జరిగిందన్నారు. ఈ ప్లీనరీ సమావేశంలో మేడ్చల్ జిల్లా నుంచి మున్నూరుకాపు కీలక నాయకులు పాల్గొనటం జరిగిందన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్లు



**నాగారం అక్టోబర్7,ప్రభాతవార్త :**
ప్రభుత్వం అభివృద్ధిలో విజయవంతంగా ముందుకు వెళుతుందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.విజయదశమి పండుగను పురస్కరించుకొని మంత్రి చామకూర మల్లారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా నాగారం నాయకులు కలిసి పుష్పగుచ్చం అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ...ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిలో భాగంగా నాసహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ 9వ.వార్డు కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి,15వ,వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి ,వెంకట్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## వరద బాధితులకు బియ్యం, వంట సామాగ్రి అందజేత

**కొడంగల్ రూరల్, అక్టోబరు, 7 (ప్రభాతవార్త):**
కొడంగల్ మున్సిపాలిటిలో గత రెండు రోజుల క్రితం భారీ వర్షాల కారణంగా కొడంగల్ పెద్ద చెరువు పాటు కాలువ తెగిపోవడంతో బాలాజీనగర్, కుమ్మరివీధుల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గురువారం ఆయా కాలనీల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. బాధితులకు సహాయం అందించాలని ఎమ్మెల్యే ఆదేశానుసారం శుక్రవారం మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ 45 మంది బాధిత కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం, వంట సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బుచ్చయ్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



వరద బాధితులకు బియ్యం, వంట సామాగ్రిని అందిస్తున్న మధుయాదవ్

## మేడ్చల్‌లో అమ్మవారి నిమజ్జనం



మేడ్చల్‌లో అమ్మవారి శోభయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

**మేడ్చల్, అక్టోబర్ 7. ప్రభాతవార్త :**
నవరాత్రుల సందర్భంగా మేడ్చల్‌లోని గడిమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహని విగ్రహన్ని గురువారం మేడ్చల్ పెద్ద చెరువులో మండల నిర్వహకులు, భక్తులునిమజ్జనం చేశారు. నవరాత్రులు అమ్మవారికి పూజలు నిర్వహించి, భక్తిశ్రద్దలతో అమ్మవారిని ఊరేగింపుతో శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం కార్యక్రమమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి మాలదారకులు, భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి అక్టోబర్7,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన కన్నయ్య కృష్ణయ్య యావ్ అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సాయంగా 5వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెవిటి రమేష్,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్ నాయక్,ఉప సర్పంచ్ నరసింహ యాదవ్,మురళీధర్ రెడ్డి,అజయ్ గౌడ్, స్వామి గౌడ్,శ్రీశైలం యాదవ్,బోదాసు దాసు,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు

-ఎస్సై రవిగౌడ్

**కొడంగల్,అక్టోబర్ 7ప్రభాతవార్త**
బహిరంగ ప్రదేశాల్లో కూర్చొని మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై ఏ.రవిగౌడ్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాల్లో కూర్చొని మద్యం సేవించి వాహనాలు నడుపడం వల్ల తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.మీ యొక్క విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోవడంతో పాటు మీ కుటుంబ సభ్యులకు నష్టం చేకూరుతుందన్నారు.ఇందుకుగాను బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరం అవుతందన్నారు.ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడుతు పట్టుబడే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**యాచారం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మంథన్ గౌరెల్లి గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌరారం వెంకట్‌రెడ్డి, వరికుప్పల సుధాకర్‌ల సమక్షంలో ఎన్నుకున్నారు. గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రమావత్ కిషన్‌ను ఎన్నుకుని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని, పార్టీ బలోపేతం కొరకు సీనియర్ నాయకులతో కలిసి సమన్వయం చేసుకుంటూ ముందకెళ్లాలన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నంల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలంతా కంకణబద్దులై పనిచేయాలన్నారు. మిగిలిన కార్యవర్గాన్ని త్వరలోనే ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్‌నాయక్, చీర శేఖర్, కదిరి యాదయ్య, అఖిల్‌ఖాన్,ప్రవీణ్‌రెడ్డి,సభావత్ మధుకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన జడ్పిటిసి జంగమ్మ యాదయ్య



ఎమె ల్యేను సన్మానిస్తున్న జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య

**యాచారం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**
మునుగోడు పర్యటనలో భాగంగా ఎన్నికల ప్రచారానికి వెళ్లి బయలుదేరి వస్తుండగా మాల్‌లో శుక్రవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని జడ్పీటీసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. మంథన్ గౌరెల్లిలోని చెరువు వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ మండలంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఎంపిటిసి ఈశ్రత్ బేగం సుభాని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మిలాద్‌నబి వేడుకలు

**ఆమనగల్లు, అక్టోబర్07, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో శనివారం మిలాద్‌ఉన్‌నబి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జామా మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి మాసూమ్ తెలిపారు. జామా మసీదులో రాత్రి జాగరణ, ప్రత్యేక ప్రార్థనలు, దువా, బయన్‌లు జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఆదివారం ఉదయం 10గంటలకు పట్టణంలో ర్యాలీ ఏర్పాటు చేశామని, అనంతరం షాదిఖానాలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. మిలాద్ ఉన్‌నబి వేడుకలను విజయవంతం చేసేందుకు ముస్లీం మైనార్టీ వర్గాలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మాసూమ్ కోరారు.

## ఆసరా పింఛన్లను పంపిణీ చేసిన సర్పంచ్



శ్రీనివాసులు గూడెంలో ఆసరా పింఛన్లు నగదు అందజేస్తున్న సర్పంచ్ చంద్రారెడ్డి

**నందిగామ అక్టోబర్7,ప్రభాతవార్త :** బంగారు తెలంగాణ లక్ష్య సాధనలో భాగంగా సిఎం కెసిఆర్ సబండ వర్గాల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని నందిగామ మండలం శ్రీనివాసులుగూడ సర్పంచ్ చంద్రారెడ్డి అన్నారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగా వచ్చిన అర్హులైన ఆసరా పింఛన్ దారులకు పింఛన్ డబ్బులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దేశ ప్రజలకు ఉజ్వల భవిష్యత్ అందించడమే లక్ష్యం,సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం శుభసూచకమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, బిఆర్ఎస్ నాయకులు,ఆసరా పింఛన్‌దారులు,తదితరులున్నారు.

## పొంగిపోర్లుతున్న గంగమ్మ దేవికి ప్రత్యేక పూజలు



గంగమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

**కొత్తూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. దీంతో కొత్తూర్ మండలంలోని కొడిచెర్ల గ్రామంలో గార్ల చెరువు నిండి అలుగు పారుతున్న సందర్భంగా గార్ల చెరువుకు స్థానిక ఎంపిటీసీ పోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కురుస్తున్న వర్షాలకు గంగమ్మ ఉగ్రరూపంతో పొంగిపోర్లుతుంది. దీంతో చెరువులకు గండి పడకుండా ఎలాంటి నష్టం జరగకుండా రైతులకు ఎవ్వరికి ఇబ్బంది కలగకుండా చల్లగా చూడాలని గంగమ్మదేవిని వేడుకున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు నవీన్, శేఖర్, గ్రామస్థులు మోహన్‌రెడ్డి, జంగయ్య, సురేందర్‌రెడ్డి, జంగయ్య, చెన్నయ్య, నరేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, దశరథచారి, శ్రీశైలంయాదవ్, మల్లేష్, రాజు, నరసింహ, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన దీపా మల్లేష్

**శంషాబాద్ అక్టోబర్7,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ హాట్రిక్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు దీపా మల్లేష్ శుక్రవారం కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రకాష్ గౌడ్ నివాసగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆమెతో పాటు బైరమోని వరుణ్ సాయి,చందు ముదిరాజ్,సాయినాథ్ గౌడ్,తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న దీపా మల్లేష్